శభాష్ సాయికిరణ్



రీజనల్ ఫేర్‌లో ఫెర్టిలైజర్ గన్ ప్రదర్శిస్తున్న విద్యార్థి సాయికిరణ్

పటాన్‌చెరు టౌన్: బెంగళూరులో వాగ్దేవి విలాస్ స్కూల్‌లో నిర్వహించిన ఇండియన్ నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీజినల్ ఫేర్‌కు పటాన్‌చెరు మండలంలోని ఇంద్రేశం ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి సాయికిరణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే 'ఫెర్టిలైజర్ గన్' ఆన్‌లైన్ ద్వారా ప్రాజెక్టును రీజినల్ ఫేర్‌కు పంపించగా రాష్ట్రం నుంచి ఎంపికైందని తెలిపారు. ప్రదర్శనకు గైడ్‌గా సహకారం అందించిన అగస్త్య ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

మనూరు(నారాయణఖేడ్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ సంజీవ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాయిపల్లి, ధన్వార్, ఉసిరికెపల్లి, ఇస్లాంపూర్, బోరంచ, తుమ్నూర్, ముగ్దుంపూర్, రాణాపూర్, మాయికోడ్, పుల్‌కుర్తి, బెల్లాపూర్, మనూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేశ్‌షెట్కార్, మాజీ జెడ్పీటీసీ నిరంజన్, సర్పంచ్‌లు రాజు, బ్రహ్మానందారెడ్డి, రాజు, డిగంబర్‌రెడ్డి, రాజు, ఖేడ్ కౌన్సిలర్ శంకర్‌సేట్ పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట

జిన్నారం(పటాన్‌చెరు): ప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తోందని బీఆర్‌ఎస్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీల్లో నివాసం ఉంటున్న ఒడిషా, బీహార్ రాష్ట్రాల ప్రజలు జరుపుకునే ఛట్ పూజలకు శనివారం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో చెరుకుగడలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ది పారదర్శక పాలన

- ప్రతి కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాం
- ఇంటింటికీ తాగునీరు సరఫరా
- అమీన్‌పూర్ రూపురేఖలు మార్చాం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: అన్నివర్గాల ప్రజలకు పారదర్శక పాలనను అందిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రతిఒక్కరూ బలపరచాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమీన్‌పూర్‌లోని ఆయా కాలనీలలో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డితో కలిసి శనివారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో అమీన్‌పూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా చేయడంతో పాటు నాలుగేళ్లలో రూ.150 కోట్లతో మౌలిక వసతులు కల్పించామన్నారు. అదేవిధంగా రూ.120 కోట్లతో ఐదు రిజర్వాయర్లను నిర్మించామని తెలిపారు. అవినీతికి నిదర్శనంగా నిలిచిన కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నరసింహాగౌడ్, పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు వేదిక పటాన్‌చెరు..

క్రీడాకారులకు వేదికగా పటాన్‌చెరు నియోజకవర్గాన్ని నిలుపుతున్నామని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని రూ.7.50 కోట్లతో ఆధునీకరించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు క్రీడాకారులు ప్రకటించారు. మైత్రి మైదానం అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి విజయానికి ఏకగ్రీవ మద్దతు..

పటాన్‌చెరు: పట్టణంలోని ముస్లిం మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గస్థాయి ఇమామ్, మౌజాన్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి విజయానికి ముస్లింలు మద్దతు తెలిపారు.



రామచంద్రాపురం: భారతినగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, మహిళలు

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం..

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం నిలిచాయని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు..

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని లక్ష్మీపతి గూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గొల్ల ఆంజనేయులుయాదవ్, అవుసుల సురేందర్‌చారి, గొల్లనర్సింహులు, వెంకటేష్, రాములు, శ్రీనివాస్, సుధాకర్, హరికృష్ణ, మహేష్, అనిల్, శ్రీకాంత్ తదితరులు బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రగతి మరింత ముందుకు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను బలపరచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీలలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కార్పొరేటర్‌లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లేపల్లి సోమిరెడ్డి మాట్లాడుతూ మహిపాల్‌రెడ్డిని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

బొల్లారం మున్సిపల్ పరిధిలో..

మున్సిపల్ పరిధిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి, నాయకులు వరప్రసాద్ రెడ్డి , చంద్రయ్య పాల్గొన్నారు.



అమీన్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



పటాన్‌చెరులోని హోటల్‌లో దోశ వేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్



జిన్నారం: బొల్లారంలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు

కలిసికట్టుగా ముందుకెళ్దాం

- ఉద్యమకారులంతా కాంగ్రెస్‌లోకి రావాలి
- తెలంగాణ ద్రోహులను క్షమించొద్దు
- కష్టపడి పనిచేస్తే విజయం మనదే
- కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్

జహీరాబాద్: కలిసికట్టుగా పనిచేస్తూ ముందుకెళ్తే కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు గొని శివకుమార్, మాజీ కౌన్సిలర్ సతీష్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అందరం కలిసి పార్టీ గెలుపు కోసం పాటు పడదామని సూచించారు. ఉద్యమకారులకు బీఆర్‌ఎస్‌లో విలువలేదని, ఉద్యమకారులంతా కాంగ్రెస్‌తో కలిసివస్తే సముచితస్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. టీజేఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి మొగుడంపల్లి ఆశప్ప మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా తాను నామినేషన్ వేసినా కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ గెలుపు కోసం పనిచేస్తానని ప్రకటించారు. అనంతరం గొని శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బలోపేతం కోసం ఎంతో కృషి చేశానని, అయినప్పటికీ తనను పూర్తిగా విస్మరించారని, కనీసం మార్కెట్ చైర్మన్ పదవి కూడా ఇవ్వలేదని వాపోయారు. సమావేశంలో మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, సోషల్‌మీడియా ఇన్‌చార్జి గిరిజ, నాయకులు ఖాజా, ముబీన్, అర్షద్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి, అనంత్ నవీన్‌కుమార్, అక్బర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి

ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ అన్నారు. ఝరాసంగం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను ప్రజలకు వివరించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షుడు పెంటయ్య, వార్డుసభ్యులు, నాయకులు నాగేంద్రస్వామి, మల్లయ్యస్వామి, నాగన్న, రుద్రయ్యస్వామి, అన్సార్, ఇస్మాయిల్, మున్నా, చంద్రశేఖర్, వీరేశం, అనిల్‌కుమార్, శంకర్, మైబుజాని, నర్సప్ప, వహీద్ అలీ పాల్గొన్నారు.



ఝరాసంగంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ముంగి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలను వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, యాదుల్, నర్సింహరెడ్డి, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన ప్యాక్స్ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి, వార్డుసభ్యులు శంకరయ్య, సుధాకర్, సింగూరు గ్రామానికి చెందిన మన్నే మధుసూదన్, సూరెడ్డి ఇటిక్యాల గ్రామానికి చెందిన సురేందర్‌గౌడ్ అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, నాయకులు సంగమేశ్వర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'కేంద్రం నిధులతోనే అభివృద్ధి'

జహీరాబాద్: కేంద్రం ఇచ్చిన నిధులతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బీజేపీ అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహా అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయంటే కేంద్రం ఇస్తున్న నిధులేనని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. రాంచందర్ సతీమణి సుమిత్ర, నాయకులు అరుణ కౌశాస్, అర్చన సారదా, శ్రీనివాస్‌గుప్తా, సుధీర్ భండారి, నరేష్ పాటిల్, రుషబ్ తదితరులు పాల్గొన్నారు.

'దేశానికే రోల్‌మోడల్ తెలంగాణ'

నారాయణఖేడ్: రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దారని రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ పిట్టల రవీందర్ తెలిపారు. నారాయణఖేడ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని గెలపించాలన్నారు. నాయకులు శ్రీను, శ్రీనివాస్, వేణిరంజిత్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ వెంకట్‌రాములు, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, రామకృష్ణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంబదాస్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత ఇంద్రసేన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు సమక్షంలో శనివారం ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఎస్పీలో చేరిన వారికి నీలం మధు కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases: (As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: JANGAM GOPI S/o **JANGAM POSHANNA** R/o Plot No. 340, Indra Prastha, Zahirabad, Zahirabad, Sangareddy District, Telangana State-502220

Name of political party : Bahujan Samaj Party

Name of Election : Legislative Assembly Elections (MLA)

*Name of Constituency : **38-Zahirabad (SC)**

I, **JANGAM GOPI,** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Pending criminal cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) punishment imposed
1.	FIR No. 243/ 2015, Patancheru P.S.	Nil	Under Sec. 419, 420, 468,120-B IPC	Nil	Nil
2.	Junior Civil Judge-Cum-Judical Magistrate of First Class, Zaheerabad	C.C. No. 59/2023 and examination	Under Sec. 341, 323, 504 R/W 34 of IPC	Nil	Nil

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- JANGAM GOPI
MLA Contesting Candidate, 38-Zahirabad (SC)
STATE LEGISLATIVE ASSEMBLY CONSTITUTENCY,
(GENERAL ELECTIONS-2023)

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు



కోహీర్: బిలాల్‌పూర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

కోహీర్(జహీరాబాద్): బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని ఆ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గురుజువాడ, బిలాల్‌పూర్, మనియార్‌పల్లి, పైడిగుమ్మల్, నాగిరెడ్డిపల్లి, సజ్జాపూర్ గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం యావత్ భారతదేశంలో అభివృద్ధిలో ముందుందన్నారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి కబుర్లు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందలేదని అంటున్న కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సరఫరా చేస్తున్న ఉచిత కరెంట్, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ సహాయాన్ని తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ స్రవంతిరెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రామకృష్ణ, కోహీర్ మండల ఎన్నికల ఇన్‌చార్జి రామకృష్ణరెడ్డి, సర్పంచులు నర్సింహులు, రవికిరణ్, రమేష్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, కలీమ్, భూమయ్య, సుధీర్, జనార్దన్, కృష్ణ, ఆనంద్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

ఝరాసంగం(జహీరాబాద్): బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం అన్నారు. ఝరాసంగం మండల కేంద్రంతో పాటు వనంపల్లి, భోజ్యానాయక్ తండా, తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు జగదీశ్వర్, సంగయ్య, నాయకులు ఎజాజ్‌బాబా, సంతోష్‌కుమార్‌పాటిల్, సంగమేశ్వర్, హమీద్, శివశంకర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభం

జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బండి మోహన్, శివప్ప, రాకేష్, రాజు, శేఖర్, అశోక్, సతీష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు



ఝరాసంగం: వనంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

బీఆర్‌ఎస్‌లో చేరిక

జహీరాబాద్: మొగుడంపల్లి మండలంలోని మాడ్గి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం సమక్షంలో ఎం.కాశీనాథ్, మల్లేష్ తమ అనుచరులతో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎంపీటీసీ షకీల్, నాయకులు రాజు, శివకుమార్, మక్సూద్, రాజు, యూసుఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

నారాయణఖేడ్: తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కర్ణాటకలోని కొప్పల్ ఎమ్మెల్యే, ఖేడ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాఘవేంద్ర హిట్నల్ తెలిపారు. ఖేడ్‌లో ఆయనతో పాటు కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి సమక్షంలో పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మారుతిపటేల్, యూసుఫ్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామలను అమలు చేయడంతో బీఆర్‌ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారంటీల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

ఓటుహక్కుపై దివ్యాంగులకు అవగాహన

నారాయణఖేడ్: ఓటుహక్కు వినియోగం, సౌకర్యాల కల్పనపై దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించేందుకు నారాయణఖేడ్ పట్టణంలో అధికారులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో సుజాత, మున్సిపల్ కమిషనరు గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు కావాలనుకునేవారికి పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లను, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు, మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.